కూకట్‌పల్లి ఆరోగ్య ఉపకేంద్రంలో మందులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శిరీషాబాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు



కేపీహెచ్‌బీ కాలనీలోని బస్తీ దవాఖానలో ఆకస్మిక పరిశీలనలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కూకట్‌పల్లిలోని బస్తీ దవాఖానను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు

ఆరోగ్య కేంద్రాలు కాదు.. అనారోగ్య కేంద్రాలు

- కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ
- అందుబాటులో లేని దగ్గు, జలుబు మందులు
- అపరిశుభ్రత వాతావరణం.. దోమల బెడదతో ఇబ్బందులు
- మరుగుదొడ్లకు తాళాలు.. పర్యవేక్షణ కరువు

బీఆర్ఎస్ బస్తీ దవాఖాన బాట

- ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్లు
- తీరు మార్చుకోవాలని హెచ్చరిక.. లేదంటే పెద్ద ఎత్తున నిరసనలు

కేపీహెచ్‌బీ కాలనీ/బాలానగర్/మియాపూర్, డిసెంబర్ 3: పేదలకు వైద్యసేవలు అందించాల్సిన బస్తీ దవాఖానలు అనారోగ్య కేంద్రాలుగా మారడం బాధాకరమని బాలాజీ నగర్ కార్పొరేటర్ పగడాల శిరీషాబాబురావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రం, బాలాజీనగర్, కైత్లాపూర్‌లోని బస్తీ దవాఖానలను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఆరోగ్య కేంద్ర పరిసరాలన్ని అపరిశుభ్రంగా ఉన్నాయని, దోమల బెడదతో వైద్యులతో పాటు రోగులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. పరిసరాలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయాయని, మూత్రశాలలు, మరుగుదొడ్లు మూత్రశాలలకు తాళాలు వేశారన్నారు. మందులు సరిపడా లేవని, డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలు ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్‌చౌదరి, యెట్టయ్య, రమణ, రవీందర్‌రెడ్డి, జశ్వంత్, ఆరోగ్యరెడ్డి, సురేశ్‌గౌడ్, పృథ్వీరాజ్, ముత్యపాగ శ్రీనివాస్, అనిల్, భాస్కర్‌రావు, సంతోష్, సావిత్రి, లలిత, భాగ్యమ్మ, మంజుల, తదితరులు ఉన్నారు.

దవాఖానలో మందులు ఉండవా...?

కేపీహెచ్‌బీ కాలనీలోని బస్తీ దవాఖానలో రోగులకు ఇవ్వడానికి మందులు లేకపోవడం బాధాకరమని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 3,4వ ఫేజ్‌లోని బస్తీ దవాఖానలు, కాలనీలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలను ప్రభుత్వం పట్టించుకోకపోడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో కార్తీక్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేశ్‌రెడ్డి, రాజేశ్‌రాయ్, వెంకట్‌రెడ్డి, సాయిశ్రీనివాస్, జీఎల్ఎన్ రెడ్డి, భారతి ఉన్నారు.

పేదలకు కష్టాలను పట్టించుకోదా..?

కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని, బస్తీ దవాఖానలకు డాక్టర్లు అందుబాటులో లేక, రోగాలకు మందులు లేకా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కూకట్‌పల్లి డివిజన్‌లోని బస్తీ దవాఖానలను కార్పొరేటర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో బొట్టు విష్ణు, సంతోష్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

స్పందించని వైద్యులు..

చికిత్స కోసం ప్రజలు బస్తీ దవాఖానలకు వెలితే వైద్యులు, సిబ్బంది స్పందించకపోవడం బాధాకరమని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని లయన్స్‌టౌన్ కాలనీ, శాంతినికేతన్‌కాలనీ, అంజయ్యనగర్‌లోని బస్తీదవాఖానలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీలు, కాలనీల ప్రజలకు వైద్యసేవలు చేరువ చేయడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖానలకు మందులు పంపకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని ఆరోపించారు. తక్షణమే బస్తీదవాఖానల్లో మందుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడ, ఇందిరాగాంధీపురంలోని బస్తీ దవాఖానలను స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలలో రోగులకు కావాల్సిన మందులు అందుబాటులో ఉన్నాయా..? లేవా.. అని వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండటం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కాలరాస్తుందని తెలిపారు. ఇప్పటికైనా బస్తీ దవాఖానలలో సరైన మందులు అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి..

బాలానగర్‌లో డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ, దిల్‌కుశ్‌నగర్ ప్రాంతాల్లోని బస్తీ దవాఖానలను డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో రోగులకు కావాల్సిన మందులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి ఇలానే కొనసాగితే నిరసన కార్యక్రమాలు చేయకతప్పదని హెచ్చరించారు.

బస్తీ దవాఖానలకు సుస్తీ..

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, బాగ్‌మీర్‌లోని బస్తీ దవాఖానలను వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గడిచిన పది నెలలుగా దవాఖానలో సరైన మందులు లేవని, కనీసం దగ్గు జలుబు జ్వరాలకు సంబంధించిన మందులు కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని.. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను సైతం అందించటం లేదని, సిబ్బందికి సరిగా జీతాలు చెల్లించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఆంజనేయులు, జగదీశ్ గౌడ్, యాదగిరి, లక్ష్మయ్య, సోమయ్య, రమేశ్‌రావు, సత్యనారాయణ, కొండల్‌రావు, విద్యాసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్, మాధవిరెడ్డి పాల్గొన్నారు.

ఖాళీగానే ఫార్మాసిస్టు పోస్టు..

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ బస్తీ దవాఖానను బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం ఖాళీ అయిన ఫార్మాసిస్టు పోస్టును తిరిగి నింపలేదని, కుక్క కాటు సహా కనీన వ్యాధులకు మందులు లేవన్నారు.

వివేకానందనగర్‌లో బస్తీ దవాఖానలో వృద్ధుడితో మాట్లాడుతున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో బస్తీ దవాఖానలో సిబ్బందితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత సతీశ్‌రావు

ఓల్డ్‌బోయిన్‌పల్లి లయన్స్ టౌన్‌కాలనీలో బస్తీదవాఖానను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్, నాయకులు



జింకలవాడ బస్తీ దవాఖానను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు

పిరోజ్‌గూడ బస్తీ దవాఖానలో పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకులు



కేపీహెచ్‌బీ కాలనీలో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రావు, శిరీషా, మహేందర్ తదితరులు

దివ్యాంగులకు అండగా ఉంటా..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 3: సమాజంలోని దివ్యాంగులకు అండగా ఉంటానని, అర్హులైన దివ్యాంగులకు మోటర్ సైకిళ్లను అందించేందుకు కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగడాల శిరీషాబాబురావు, మహేందర్, సర్కిల్ డీపీవో ఇంద్రసేనా పాల్గొన్నారు. ఈ వేదికపై దివ్యాంగుల గ్రూపులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను, అర్హులైన దివ్యాంగులకు మూడు చక్రాల(ట్రై) సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా నిలిచారని, పింఛన్‌ను రూ.200 నుంచి రూ.4వేలకు పెంచారని గుర్తు చేశారు. దివ్యాంగులకు మోటర్ సైకిళ్లను అందించామని, నేడు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేయడం బాధాకరమన్నారు. రాబోయే ఏడాది దివ్యాంగుల వేడుకల్లో అర్హులైన వారికి మోటర్ వాహనాలు(స్కూటీ)లను అందిస్తానని హామీనిచ్చారు. పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుగు సాగాలని, సవాళ్లను ఎదుర్కొంటూ.. ఉన్నతంగా ఎదగాలన్నారు. తన వంతుగా ఎల్లప్పుడు సాయాం చేస్తానన్నారు. కార్యక్రమంలో టౌన్ దివ్యాంగుల సమాఖ్య సర్కిల్ అధ్యక్షుడు వెంకటస్వామి, లక్ష్మీపతి, సీవోలు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వమేదైనా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి

పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, డిసెంబర్ 3: ప్రభుత్వమేదైనా ప్రజాసంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజాపాలన సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతినగర్‌లోని బతుకమ్మ ఘాట్ నుంచి మోర్ సూపర్ మార్కెట్ మీదుగా తిరిగి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కే రన్‌లో ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, విద్యార్థులు, మహిళా సంఘాలు, వయోజనులతో కలిసి పాల్గొన్నారు. వైద్యశిబిరాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా స్వయం సహాయక బృందాలకు, వీధి వ్యాపారులకు బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులు, మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్లను మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ట దివాకర్, వెంకటరామయ్య, శ్రీరాములు, ప్రణయ యాదవ్, రవికిరణ్, ఆవుల పావని యాదవ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, లక్ష్మికుమారి, రాఘవేంద్రరావు, కో-ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఆవుల జగదీశ్‌యాదవ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో..

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో 'అర్బన్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుండిగల్ ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు వెంబడి 2కే రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో సిబ్బందికి హెల్త్‌క్యాంపు నిర్వహించి వైద్యపరీక్షలు చేయించారు. సిబ్బంది, ఉద్యోగులతో కలిసి కమిషనర్ కే.సత్యనారాయణరావు మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. రూ.3కోట్ల 42లక్షల విలువచేసే చెక్కులను స్వయం సహాయక బృందాలకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ రెవెన్యూ అధికారి జీ.ప్రభాకర్ ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మల్లంపేట్‌లో అయ్యప్పస్వామి పడిపూజ

పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ, తదితరులు

దుండిగల్, డిసెంబర్ 3: శరణం అంటూ వచ్చే ప్రతి ఒక్కరిని రక్షించే దైవం, హరిహరసుతుడు అయ్యప్ప స్వామి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ కుమారుడు అర్కల ఓంకార్ (కన్నెస్వామి) మల్లంపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహాపడిపూజలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు వేర్వేరుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీఆర్ఎస్‌నేత, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టులో
D.O.P.No.33/2023

భూషబోగు అనిత @ సమంత ...అర్జీదారు
Vs
మ్యాప్టిక్ రాకేష్ తండ్రి M.దేవపాల్
Flot No.202, Block No.2
శ్రీ శ్రీనివాసం, మసీద్ దగ్గర, తిరుమలగిరి, మియాపూర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం. ..రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసు

పై నంబర్ అర్జీలో అర్జిదారుకు, రెస్పాండెంటుకు 13-08-2010 తేదిన జరిగిన వివాహమును రద్దు చేస్తు, విడాకులు ఇప్పించమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జి దాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా **9-12-2024 తేదిన** పగలు **10-30 గంటలకు** పై కోర్టులో హాజరై తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
టి. నాగమద్దిలేటి
ఎస్. ముద్దయ్య
అర్జీదారుపరం అడ్వకేట్లు
నందికొట్కూర్, నంద్యాల జిల్లా.

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

కొండాపూర్, డిసెంబర్ 3: సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించి సకాలంలో పూర్తి చేయాలని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో రూ.32లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ చంద్రయ్య, నాయకులు రూపారెడ్డి, ఇమామ్, అమీనుద్దీన్, ఉస్మాన్, రవి, ఖదీర్, సంతోష్, సంజీవ, నరేశ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సురభీ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

శేరిలింగంపల్లి, డిసెంబర్ 3: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభీకాలనీలో సర్కిల్ ఉప కమిషనర్ ముకుందరెడ్డి, శేరిలింగంపల్లి సర్కిల్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్‌తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి: డీఈవో

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 3: పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి.. వందశాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారిని విజయకుమారి అన్నారు. మంగళవారం మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో విజయకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలంటే.. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమంగా మార్కుల సాధించాలన్నారు. వందశాతం మార్కులను సాధించాలే విద్యార్థులకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కామన్‌వెల్త్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రగతినగర్ చిన్నారుల ప్రతిభ

దుండిగల్, డిసెంబర్ 3: సౌత్ ఆఫ్రికాలోని డర్బన్‌లో జరుగుతున్న 11వ కామన్వెల్త్ కరాటే చాపియన్‌షిప్ పోటీల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్‌కు చెందిన కరాటే క్రీడాకారులు సత్తాచాటారు. మాస్టర్ నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణపొందిన ముత్యాల బిల్వరి 30 కేజీల కేటగిరిలో రజత పతకాన్ని గెలుచుకుందని నవీన్‌గౌడ్ తెలిపారు. అదే విధంగా సబ్ జూనియర్ 35కేజీల విభాగంలో భార్గవ్ శివకృష్ణ కాంస్య పతకం, 45కిలోల విభాగంలో సాయి సహస్రద్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ.. వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 3: మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్న వ్యక్తిని, వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందాడు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన షేక్ అజీజ్(56) గత కొన్ని సంవత్సరాల క్రితం నగరానికి వచ్చాడు. కొన్నాళ్లు కిరాణం దుకాణంలో పనిచేసి మానేశాడు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో రోడ్లపై తిరుగుతూ జీవనాన్ని గడుపుతున్నాడు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా ఈనెల 9న పోలీసులు.. ఉస్మానియా వైద్యశాలకు తరలించి చికిత్స చేయించడంతో పాటు తన కూతురుకి సమాచారం ఇచ్చారు. చికిత్స పొందుతున్న అతను మంగళవారం మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వభూమి..

దుండిగల్, డిసెంబర్ 3: బాచుపల్లి మండలం పరిధిలోని ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఓ ప్రజాప్రతినిధి వదల బొమ్మాళి నిన్నొదలా అన్న రీతిలో ఒక్కొక్కటిగా ప్లాగ్ చేసి కబ్జాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. తన అనుచరుడితో ఈ దందా చేయిస్తూ తాను మాత్రం సేఫ్ జోన్‌లో ఉంటూ వెనుకనుండి ఈ తతంగా నడిపిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కిందిస్థాయి సిబ్బందిని బాగా మేనేజ్‌చేస్తాడనే పేరున్న సదరు నేత ప్రభుత్వభూమిని చెరబట్టి అమాయకులకు అంటగడుతూ సొమ్ముచేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌ను ఆనుకుని ఉన్న ప్రభుత్వభూమిని తనకు అనుకూలంగా మలుచుకున్న సదరు నేత ముందుగా తన అనుచరుడితో చిన్నచిన్న గదులు, బేస్‌మెంట్లు 60-80 గజాల చొప్పున నిర్మించి అమాయకులకు రూ.8లక్షల నుంచి 10లక్షల వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్కటిగా బేస్‌మెంట్లు నిర్మించి విక్రయిస్తున్న విషయం కిందిస్థాయి రెవెన్యూ అధికారులకు తెలిసినా అటువైపు చూడటం లేదని వాపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వభూములను అక్రమార్కుల చెర నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నిర్మాణాలు తొలగిస్తాం...

ఇదే విషయమై బాచుపల్లి తాసీల్దార్ పూల్‌సింగ్‌ను వివరణ కోరగా ప్రభుత్వ భూముల్లో నిర్మించిన బేస్‌మెంట్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కూకట్‌పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులే.. ఉపాధ్యాయులై పాఠశాలలో తొటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా అమృతవల్లి, ప్రిన్సిపాల్ సెక్రటరీగా సువర్ణ, విద్యాశాఖ కార్యదర్శిగా జీవిత, జిల్లా కలెక్టర్‌గా అంజలి, జిల్లా విద్యాధికారిగా అన్నూక్ రావు, మండల విద్యాధికారిగా మహలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా బిందుశ్రీ వ్యవహరించారు. ఆనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఏఎంవో రవీందర్‌రాజు, తుల్జారాం, దామోదర్‌రెడ్డి, గొపాలకృష్ణ, సత్యనారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్, గాయత్రి, శ్వేతరెడ్డి, శ్రీనివాస్‌శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 3

తొలి అమరుడు శ్రీకాంతచారికి నివాళి

బాలానగర్, డిసెంబర్ 3: మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి త్యాగం మరువలేనిదని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, బాలానగర్ డివిజన్ వినాయక్‌నగర్ వినాయక కాంపెక్స్ వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, మందడి సుధాకర్‌రెడ్డి, ఖాజ, వెంకటేశ్‌గౌడ్, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్‌గౌడ్, రామచంద్ర చారి, కందుల రమేశ్, ప్రేంకుమార్, మురళీధర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ఆశా వర్కర్ల ధర్నా

తెలంగాణ రాష్ట్రంలో ఆశావర్కర్లకు నిర్దిష్ట వేతనం రూ.18,000 ఇవ్వాలని సీఐటీయూ యూనియన్ నేతలతో కలిసి ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. మంగళవారం బాలానగర్ వినాయక్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశావర్కర్లతో కలిసి సీఐటీయూ నేతలు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూ నేత రాజశేఖర్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

– బాలానగర్, డిసెంబర్ 3

కేశవ్‌నగర్ స్కూల్‌లో ఆర్వో వాటర్‌ప్లాంట్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 3: గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్ మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, జూబ్లీహిల్స్ రోటరీక్లబ్ అధ్యక్షుడు బాలకోటి ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆటో యూనియన్ నూతన కమిటీ

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 3: కేపీహెచ్‌బీ కాలనీ ఏఐటీయూసీ ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీలో సమావేశమైన ఆటో యూనియన్ సభ్యులు నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గురు రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్ చైర్మన్ అంకాల శ్రీరాములు, అధ్యక్షుడిగా గజ్జల వెంక